Fullerton India

# వ్యక్తిగత/వ్యాపార రుణం

# రుణ ఒప్పందం

☒

ఈ రుణ ఒప్పందం (''ఒప్పందం'') ______________________ లో _____ న_________________, 20_____________లో జరిగింది.

వీళ్ళ మధ్య మరియు వీళ్ళచే

ఈ ఒప్పందానికి జతచేసిన రుణ సారాంశ షెడ్యూలులో మరింత వివరంగా వివరించబడిన రుణగ్రహీతల వివరాలు, అవసరమైన సందర్భంలో, ఇక్కడ ఇవ్వబడిన సహ-రుణగ్రహీతల పేర్లు మరియు ఈ తరువాత ఉమ్మడిగా (ఒకరి కంటే ఎక్కువ మంది రుణగ్రహీతలు ఉన్న చోట ''రుణగ్రహీతలు''గా ప్రస్తావించడం జరిగింది, (ఈ వ్యక్తీకరణ, దీని సందర్భం లేదా అర్థానికి ప్రతికూలమైతే తప్ప, ఇక్కడ రుణగ్రహీత అంటే వ్యక్తి, అతని/ఆమె వారసులు, ఎగ్జిక్యూటర్‌లు మరియు అడ్మినిస్ట్రేటర్‌లు; రుణగ్రహీతలది ఏకైక ఆస్తి సంస్థగా ఉంటే, ఏకైక యజమానిగా పేరు కనిపించిన వ్యక్తిలో అతని వారసులు, ఎగ్జిక్యూటర్‌లు మరియు అడ్మినిస్ట్రేటర్‌లు మరియు చట్టబద్ధ ప్రతినిధులు మరియు అనుమతించిన నియుక్తులు ఉంటారు; రుణగ్రహీతలది భాగస్వామ్య సంస్థగా ఉన్న చోట, భాగస్వాములు లేదా సదరు భాగస్వామ్య సంస్థలో తాత్కాలికంగా భాగస్వాములుగా ఉన్న భాగస్వాములు, వాళ్ళలో జీవించివున్న వ్యక్తి మరియు భాగస్వాముల యొక్క వారసులు, ఎగ్జిక్యూటర్‌లు మరియు అడ్మినిస్ట్రేటర్‌లు; రుణగ్రహీతలు హిందూ అవిభక్త కుటుంబంగా ఉన్న చోట, సదరు హిందూ అవిభక్త కుటుంబంలో అప్పుడు ఉన్న సభ్యులు మరియు వాళ్ళ యొక్క వారసులు, ఎగ్జిక్యూటర్‌లు మరియు అడ్మినిస్ట్రేటర్‌లు మరియు నియుక్తులు ఉంటారు; రుణగ్రహీతలు కంపెనీగా ఉన్న చోట, దాని వారసులు మరియు నియుక్తులు, రుణగ్రహీతలు నమోదుకాని బాడీగా ఉన్న చోట, ఇలాంటి బాడీలోని సభ్యులందరూ మరియు వాళ్ళ యొక్క సంబంధిత వారసులు, రుణగ్రహీతలు సొసైటీగా ఉన్న చోట గవర్నింగ్ బాడీ మరియు గవర్నింగ్ బాడీ సభ్యుల యొక్క సంబంధిత వారసులు మరియు కొత్తగా ఎన్నికకాబడిన ఎవరైనా సభ్యులు, నియుక్తులు లేదా కోఆప్ట్ చేసుకోబడినవారు ఉంటారు; రుణగ్రహీతలు ట్రస్టుగా ఉన్న చోట ట్రస్టీలు మరియు ట్రస్టు యొక్క వారసులు మరియు రుణగ్రహీతలు పరిమిత లయబిలిటి భాగస్వామ్యంగా ఉన్న చోట, సదరు పరిమిత లయబిలిటి భాగస్వామ్యం యొక్క అప్పటిభాగస్వాములు మరియు భాగస్వాముల యొక్క వారసులు, ఎగ్జిక్యూటర్‌లు మరియు అడ్మినిస్ట్రేటర్‌లు మరియు సంస్థ యొక్క వారసులు మరియు నియుక్తులు) ఒక భాగం

మరియు

ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్, కంపెనీల చట్టం 1956 కింద రిజిస్టరు చేయబడిన ఈ కంపెనీ యొక్క రిజిస్టర్డు కార్యాలయం మేఫ్ టవర్స్, 3వ అంతస్తు, పాత నం. 307, కొత్త నం. 165, పూనమల్లె హై రోడ్డు, మదురవోయల్, చెన్నై-600095, తమిళనాడు చిరునామాలో ఉంది మరియు బ్రాంచి కార్యాలయం వేరొక భాగమైన రుణ సారాంశ షెడ్యూలులో పేర్కొన స్థలంలో ఉంది ఇకపై ''ఎఫ్ఐసిసిఎల్''గా పిలవబడుతుంది (సందర్భానికి విరుద్ధంగా ఉంటే తప్ప, దీని వారసులను మరియు నియుక్తులను చేర్చినట్లుగా భావించాలి).

లింగభేదం దేనికైనా రిఫరెన్స్‌లో అన్ని లింగభేదాలు మరియు సింగిల్ నంబరుకు రిఫరెన్స్‌లో ప్లూరల్ నంబర్ల రిఫరెన్స్ మరియు వైస్ వెర్సా ఉంటాయి. ''ఒప్పందం'' అంటే ఈ రుణం ఒప్పందం, రుణ సారాంశం షెడ్యూళ్ళు, ఇక్కడ జతచేసిన చార్జీల పత్రం మరియు ఏవైనా అనుబంధ షెడ్యూళ్ళు, పునర్‌చెల్లింపు షెడ్యూళ్ళు, ఇప్పుడు జతచేసిన అనుబంధం లేదా ఈ ఒప్పందంలో మరియు ఏదైనా అనుబంధంలో భాగంగా ఇకపై ఉండే, ప్రదర్శించే లేదా ఎప్పటికప్పుడు ఈ ఒప్పందానికి ఇప్పుడు లేదా తరువాత జతచేసిన ఎగ్జిబిట్స్ లేదా ఇతర అనుబంధం అని అర్థం.

ఇక్కడ రుణగ్రహీతలు ప్రొఫెషన్/వ్యక్తిగత/వ్యాపార అవసరాల కోసం ఎఫ్ఐసిసిఎల్‌ని రుణం అడిగారు మరియు రుణగ్రహీతల అభ్యర్థన మేరకు ఇక్కడ ఇవ్వబడిన పరస్పరం అంగీకరించిన నియమ నిబంధనల ఆధారంగా రుణం మంజూరు చేయడానికి (ఇక్కడ వివరించినట్లుగా) ఎఫ్ఐసిసిఎల్ అంగీకరించింది.

ఇక్కడ ఇవ్వబడిన పక్షాల మధ్య ఈ కింది విధంగా ఇప్పుడు అంగీకరించడమైనది:-

1. రుణం, వితరణ, వడ్డీ మరియు తిరిగిచెల్లింపులు

1.1 ఇక్కడ ఇవ్వబడిన నియమ నిబంధనలకు లోబడి, రుణ సారాంశ షెడ్యూలులో తెలియజేసిన మొత్తాన్ని ఎఫ్ఐసిసిఎల్ నుంచి అప్పుగా తీసుకోవడానికి రుణగ్రహీతలు అంగీకరించారు మరియు అప్పు ఇవ్వడానికి ఎఫ్ఐసిసిఎల్ అంగీకరించింది (ఈ మొత్తాన్ని ఇకపై ''రుణం''గా ప్రస్తావించబడుతుంది). రుణం సంపూర్ణంగా లేదా వాయిదాల్లో లేదా ఎఫ్ఐసిసిఎల్ నిర్ణయించినట్లుగా వితరణ చేయబడవచ్చు. మరొక వ్యక్తికి/రుణగ్రహీతలు నియమించిన విధంగా రుణం వితరణ చేయబడవచ్చు; పైన నియమించిన వ్యక్తికి ఎఫ్ఐసిసిఎల్ కనుక రుణాన్ని వితరణ చేస్తే రుణానికి సంబంధించి రుణగ్రహీతల బాధ్యతలను ప్రభావితం చేయదు మరియు నియుక్తులైన వ్యక్తికి రుణాన్ని మంజూరు చేస్తే దాన్ని రుణగ్రహీతలకు మంజూరుచేసినట్లుగా మరియు ఉపయోగించుకున్నట్లుగా భావించబడుతుంది.

**1.2** రుణగ్రహీతలు రుణ మొత్తంపై వడ్డీని రుణ సారాంశ షెడ్యూలులో తెలియజేసిన రేటులో చెల్లించాలి. అవుట్‌స్టాండింగ్ ఉన్న అసలు మొత్తంపై నెలవారి రెస్ట్‌లతో రోజువారి ప్రాతిపదికన రుణంపై వడ్డీని

రుణగ్రహీత ☒ సహ-రుణగ్రహీత ☒ ఎఫ్ఐసిసిఎల్ తరపున అధీకృత సంతకందారు

లెక్కకట్టాలి. చెక్కు జారీకి, రవాణాకు, కలెక్షన్‌కి, నగదులోకి మారడానికి పట్టే సమయం మరియు/లేదా రుణగ్రహీతలు లేదా బ్యాంకుకు కలిగిన ఏదైనా కారణంతో నిమిత్తం లేకుండా, ఒప్పందం తేదీ నుంచి రుణంపై వడ్డీ జమకావడం ప్రారంభమవుతుంది.

**1.3** రుణగ్రహీతలు రుణాన్ని వడ్డీతో పాటు నెలవారి వాయిదాల్లో గడువు తేదీల్లో మరియు రుణ సారాంశ షెడ్యూలులో తెలియజేసిన విధానంలో చెల్లించాలి/తిరిగిచెల్లించాలి.

**1.4** ఎఫ్ఐసిసిఎల్ యొక్క రుణ సారాంశ షెడ్యూలులో, చార్జీల పత్రంలో మరియు వెబ్‌సైట్‌లో (http://www.fullertonindia.com/about-us/loan-charges.aspx), తెలియజేసిన ఫీజు మరియు చార్జీలను రుణగ్రహీతలు భరించాలి మరియు ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించాలి. వీటిల్లో డాక్యుమెంటేషన్ మరియు ప్రాసెసింగ్ చార్జీలు (వాపసు ఇవ్వబడవు), ప్రీ-ఇఎంఐ వడ్డీ (వర్తిస్తే), మరియు చెక్కు బౌన్సు చార్జీలు/ఇసిఎస్ స్వాప్ చార్జీలు, అదనపు వడ్డీ, ప్రీపేమెంట్/ఫోర్‌క్లోజర్ చార్జీలు మరియు ఎప్పటికప్పుడు ఎఫ్ఐసిసిఎల్ యొక్క అంతర్గత విధానాల ప్రకారం వర్తించినట్లుగా ఏదైనా ఫీజు లేదా చార్జీలు, చట్టబద్ధ చార్జీలు లేదా ఇతరత్రా రుణానికి చెల్లించవలసినవి ఉంటాయి, కానీ వీటికే పరిమితం కాదు. రుణగ్రహీతలకు ముందుగా నోటీసు ఇవ్వకుండానే పై ఫీజు/చార్జీలు సవరించేందుకు ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది. వడ్డీ పన్ను, సర్వీసు ట్యాక్స్,డ్యూటీలు (స్టాంపు డ్యూటీతో సహా), మరియు పన్నులు (ప్రభుత్వం లేదా ఇతర చట్టబద్ధ అథారిటీ ఎప్పటికప్పుడు విధించినవి ఏవైనా) మరియు (1) రుణం కోసం దరఖాస్తు మరియు మంజూరు మరియు పునర్‌చెల్లింపు; (బి) వడ్డీతో కలిపి రుణం రికవరి మరియు నగదులోకి మార్చుకోవడం; (సి) ఏవైనా నిబంధనలను అమలుచేయడానికి సంబంధించిన ఇతర వ్యయాలు మరియు ఖర్చులన్నిటికి సంబంధించిన చార్జీలన్నిటిని కూడా రుణగ్రహీతలు భరించాలి మరియు ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించాలి లేదా రీయింబర్స్ చేయాలి.

**1.5** రుణం కింద ఎఫ్ఐసిసిఎల్‌కి బకాయివున్న మొత్తాలకు మించి ఏదైనా మొత్తాన్ని రుణగ్రహీత రెమిట్ చేస్తే/చెల్లిస్తే, ఇలాంటి అదనపు మొత్తాలను వాపసు చేసేందుకు ఎప్పటికప్పుడు ఎఫ్ఐసిసిఎల్ నిర్ణయించినట్లుగా ప్రాసెసింగ్ ఫీజు విధించడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది.

**1.6** ప్రీ-ఇఎంఐ వడ్డీ, అడ్వాన్స్ వాయిదా, బీమా ప్రీమియం, డాక్యుమెంటేషన్ చార్జీలు, లావాదేవీ/ప్రాసెసింగ్ చార్జీలు మరియు/లేదా రుణానికి సంబంధించి లేదా దాని కింద ఏవైనా ఇతర చార్జీలు రుణం నుంచి మినహాయించబడతాయి మరియు నికర మొత్తం మాత్రమే రుణగ్రహీతలకు వితరణ చేయబడుతుంది.

**1.7** డిమాండు చేసినప్పుడు రుణాన్ని వెంటనే తిరిగిచెల్లించాలి, రుణం కోసం పునర్‌చెల్లింపు షెడ్యూలుతో నిమిత్తం లేకుండా, డిమాండు చేసినప్పుడు రుణానికి సంబంధించిన వడ్డీతో సహా ఇతర బకాయిలన్నిటితో పాటు రుణం కింద చెల్లించవలసివున్న పూర్తి మొత్తాన్ని ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించాలి.

**1.8** రుణం తిరిగిచెల్లించేందుకు పోస్టు డేటెడ్ చెక్కులు (పిడిసి)/ఇసిఎస్ జారీచేయడానికి రుణగ్రహీతలు అంగీకరిస్తున్నారు. ఇసిఎస్‌లో పునర్‌చెల్లింపు పద్ధతి ఎఫ్ఐసిసిఎల్‌కి పిడిసి జారీచేసిన దానికి మించినదని రుణగ్రహీతలు అంగీకరిస్తున్నారు.

**1.9** దరఖాస్తు ఫారంలో తెలియజేసిన ఉద్దేశానికి కాకుండా ఇతర ఉద్దేశాలకు లేదా ఏదైనా స్పెక్యులేషన్‌కి, అసంబద్ధ లేదా అక్రమ లేదా చట్టవిరుద్ధ ఉద్దేశాలకు/కార్యకలాపాలకు రుణాన్ని(లేదా దానిలో కొంత) ఉపయోగించబోమని రుణగ్రహీతలు ధృవీకరిస్తున్నారు.

**1.10** రుణగ్రహీతలు ఇద్దరు లేదా ఎక్కువ మంది ఉంటే, ఈ ఒప్పందం కింద రుణాన్ని తిరిగిచెల్లించవలసిన మరియు బాధ్యతలను నిర్వహించవలసిన రుణగ్రహీతల బాధ్యత అనేకంగా మరియు కో-ఎక్స్‌టెన్సివ్‌గా ఉంటుంది.

**1.11** ఈ ఒప్పందం కింద ఎఫ్ఐసిసిఎల్‌కి రుణగ్రహీతలు చేయవలసిన చెల్లింపులన్నిటినీ ఉచితంగా మరియు స్పష్టంగా మరియు ఏదైనా పన్ను మినహాయింపు లేకుండా ఉండాలి, ఇలాంటి మినహాయింపు చేయకపోయివుంటే లేదా చేయవలసిన అవసరం ఉంటే పొందిన మొత్తానికి సమానమైన మొత్తాన్ని ఎఫ్ఐసిసిఎల్ అందుకుంటుంది మరియు నిలబెట్టుకుంటుంది (ఇలాంటి మినహాయింపుకు బాధ్యత ఏదీ లేకుండానే). సర్వీసు ట్యాక్స్ మరియు ఇతర వర్తించే పన్నులు లేదా ఇతర చట్టబద్ధ విధింపులు, ఏవైనా ఉంటే, రుణగ్రహీతలకు చార్జ్ చేయబడతాయి మరియు చెల్లించాలి.

**1.12** బకాయివున్న ఇఎంఐ మొత్తాలను చెల్లించడంలో రుణగ్రహీతలు డిఫాల్ట్ అయితే, ఇలా డిఫాల్ట్ అయిన తేదీ నాటికి రుణం కింద చెల్లించవలసివున్న అసలు మొత్తాలపై అదనపు వడ్డీని రుణ సారాంశ షెడ్యూలులో తెలియజేసిన రేటుకు, నెలవారి రెస్ట్‌లతో లేదాఎప్పటికప్పుడు ఎఫ్ఐసిసిఎల్ రాతపూర్వకంగా తెలియజేసిన ఇలాంటి రెస్ట్ వ్యవధుల్లో, డిఫాల్ట్ తేదీ నుంచి బకాయివున్న మొత్తాలన్నిటినీ చెల్లించేంత వరకు చెల్లించాలి. అదనపు వడ్డీని చెల్లించినంత మాత్రాన ఈ ఒప్పందంలోని బాధ్యతల నుంచి రుణదాతలకు ఉపశమనం లభించదు. పైన ఇవ్వబడిన దేనితోనూ నిమిత్తం లేకుండా, రుణగ్రహీతల డిఫాల్ట్ వల్ల తనకు ప్రాప్తించే ఇతర హక్కులన్నిటినీ ఎఫ్ఐసిసిఎల్ విస్పష్టంగా రిజర్వు చేసుకుంది. అదనపు వడ్డీ అనేది రుణ నిబంధనల ప్రకారం ఎఫ్ఐసిసిఎల్‌కి రుణగ్రహీతలు చెల్లించవలసివున్న ఏవైనా ఇతర చార్జీలకు అదనంగా ఉంటుంది.

**1.13** ఎఫ్ఐసిసిఎల్‌కి రాతపూర్వకంగా 21 రోజుల ముందుగా నోటీసు ఇవ్వడం ద్వారా ఏ సమయంలోనైనా అవుట్‌స్టాండింగ్ వడ్డీతో పాటు రుణం మొత్తాన్ని రుణగ్రహీత ముందుగాచెల్లించవచ్చు. ఒకవేళ ముందుగాచెల్లించే హక్కును రుణగ్రహీత వినియోగించుకోవాలనుకుంటే, రుణ సారాంశ షెడ్యూలులో పేర్కొన్న రేటుకు ప్రీపేమెంట్ ఫీజు/చార్జీలు చార్జ్ చేయడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంటుంది. రుణాన్ని పాక్షికంగా ముందస్తుచెల్లింపు చేయడానికి అనుమతించబడదు.

**1.14** వాయిదాలను అడ్వాన్స్‌గా చెల్లించడానికి కూడా రుణగ్రహీతలకు హక్కు ఉంది; అయితే ముందుగా చెల్లించిన వాయిదా సొమ్ముపై వడ్డీ దేనినీ చెల్లించవలసిన బాధ్యత ఎఫ్ఐసిసిఎల్‌కి లేదు.

**1.15** దరఖాస్తు సమయంలో మరియు/లేదారుణానికి సంబంధించిన డాక్యుమెంటేషన్ సమయంలో రుణదాతకు రుణగ్రహీతలు చెల్లించిన ఫీజు, చార్జీలు తదితరవన్నీ రుణాన్ని సంబంధించిన సోర్సింగ్, నిర్ధారణ మరియు లీగల్ ఖర్చులతో సహ రుణదాతకు అయిన వన్-టైమ్ వ్యయాలు/ఖర్చుల కిందకు వస్తాయనే విషయం తెలుసునని మరియు దీన్ని అంగీకరిస్తున్నామని రుణగ్రహీతలు ఇందుమూలంగా ఒప్పుకుంటున్నారు మరియు ధృవీకరిస్తున్నారు.

**1.16** ఈ క్లాజు నం. 1 లేదా ఈ ఒప్పందంలోని ఏదైనా ఇతర క్లాజు కింద చెల్లించవలసిన చార్జీలు ఏవైనా తన స్వీయనిర్ణయాధికారం మేరకు ఎఫ్ఐసిసిఎల్ మాఫీ చేయవచ్చు మరియు ఈ విషయంలో ఎఫ్ఐసిసిఎల్ నిర్ణయం అంతిమం మరియు రుణగ్రహీతకు రీకోర్సు ఉండదు.

2. డిఫాల్ట్ సంఘటన మరియు డిఫాల్ట్ పర్యవసానాలు

**2.1** డిఫాల్ట్ సంఘటన కలిగినట్లుగా ఎప్పుడు పరిగణించాలంటే: (ఎ) ఈ ఒప్పందంలోని ఏవైనా నియమ నిబంధనలను రుణగ్రహీతలు ఉల్లంఘిస్తే, లేదా (బి) గడువు తేదీల లోపు ఏవైనా వాయిదాలను లేదా ఏదైనా ఇతర చెల్లింపులను/పునర్‌చెల్లింపులను చేయడంలో రుణగ్రహీతలు విఫలమైతే; లేదా (సి) ఎఫ్ఐసిసిఎల్ లేదా ఇతర బ్యాంకు మరియు ఆర్థిక సంస్థతో ఏదైనా ఇతర ఒప్పందం కింద రుణగ్రహీతలు డిఫాల్ట్ అయితే, లేదా (డి) రుణగ్రహీతలు ఎఫ్ఐసిసిఎల్‌కి ఏదైనా తప్పుగా సమర్పించినట్లుగా కనుగొంటే, లేదా (ఇ) రుణగ్రహీతల దివాళా తీస్తే లేదా ఇన్‌సాల్వెంట్ లేదా దివాళా తీసినట్లుగా ప్రకటించబడితే లేదా రుణగ్రహీతల యొక్క ఏదైనా స్థిరాస్తి లేదా ఎస్టేట్‌లకు సంబంధించి లిక్విడేటర్, రిసీవర్ లేదా ఆఫీసర్ నియమించబడితే లేదా తాను దివాళా తీసినట్లుగా ప్రకటించాలని రుణగ్రహీత దరఖాస్తు చేస్తే లేదా రుణగ్రహీతలు దివాళా తీసినట్లుగా ఏదైనా దరఖాస్తు చేయబడితే లేదా రుణగ్రహీతలు దివాళా తీసినట్లుగా పరిగణించాలని కోర్టు లేదా అథారిటి ఏదైనా ఉత్తర్వు జారీచేస్తే, లేదా (ఎఫ్) రుణగ్రహీతలు లేదా రుణగ్రహీతల యొక్క ఎవరైనా భాగస్వామి లేదా డైరెక్టర్ ప్రకటిత ప్రొఫెషన్/వ్యాపారాన్ని మూసివేసినట్లుగా ప్రకటిస్తే, లేదా (జి) రుణగ్రహీతల యొక్క స్టేటస్ లేదా రాజ్యాంగంలో ఏదైనా మార్పులు ఉంటే మరియు ఇలాంటి మార్పును భౌతిక మార్పుగా ఎఫ్ఐసిసిఎల్ పరిగణిస్తే, లేదా (హెచ్) ఎఫ్ఐసిసిఎల్ యొక్క ప్రయోజనాలను లేదా రుణాన్ని తిరిగిచెల్లించగల రుణగ్రహీతల సామర్థ్యాన్ని ప్రభావితం చేయవచ్చని ఎఫ్ఐసిసిఎల్ అభిప్రాయపడిన ఏవైనా పరిస్థితులు ఉంటే.

**2.2** ఏవైనా డిఫాల్ట్ సంఘటనలు జరిగిన మీదట మరియు ఆ తరువాత ఏ సమయంలోనైనా, అవుట్‌స్టాండింగ్ రుణాన్ని వెంటనే బకాయిగా ప్రకటించడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది మరియు రుణం కింద బకాయివున్న మొత్తాన్ని నోటీసులోని నిబంధనలకు అనుగుణంగా రుణగ్రహీతలు చెల్లించాలి. ఈ విషయంలో తదుపరి నోటీసు లేదా ఇతర ఏ రకమైన న్యాయపరమైన లాంఛనాలు లేకుండానే చెల్లించాలి. నిర్ణీత సమయంలో చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలమైతే, వర్తించే చట్టాల కింద లభించే ఏదైనా మక్కు లేదా పరిష్కారాన్ని తన విశేషాధికారం మేరకు వినియోగించుకునేందుకు ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది.

3. ఇతర నియమ నిబంధనలు

**3.1** ఎఫ్ఐసిసిఎల్ నియంత్రణలో ఉన్న రుణగ్రహీతల ఆస్తులన్నిటిపై ఎఫ్ఐసిసిఎల్‌కి ధారణాధికారం మరియు ఎఫ్ఐసిసిఎల్ నుంచి రుణగ్రహీతలకు బకాయివున్న ఏదైనా డబ్బును చెల్లుచేసేందుకు మరియు ఎఫ్ఐసిసిఎల్ బకాయిల రికవరి కోసం రుణగ్రహీతల అకౌంట్‌లన్నిటినీ కలపడానికి హక్కు ఉంది.

**3.2** రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వకుండానే ఎల్లవేళలా ఎఫ్ఐసిసిఎల్ వద్ద క్రెడిట్ అయిన లేదా రుణగ్రహీతలకు చెందిన ఇతర డబ్బును లేదా ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించవలసిన ఏదైనా మొత్తాన్ని లేదా సదరు రుణం కింద లేదా పైన తెలియజేసినట్లుగా ఇతరత్రా చెల్లించవలసిన మొత్తాన్ని సెటాఫ్ చేయడానికి మరియు వినియోగించడానికి మరియు ఏ సమయంలోనైనా దావా లేదా ఇతరత్రా రుణగ్రహీతల నుంచి వసూలు చేయడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది, అవుట్‌స్టాండింగ్ ఉన్న లేదా నగదులోకి మారకుండా ఉన్న ఏవైనా లేదా అన్ని సెక్యూరిటిలతో నిమిత్తం లేకుండా.

**3.3** ఒప్పందం మరియు/లేదా రుణం కింద రుణగ్రహీతలు వాళ్ళకు గల హక్కులు, ప్రయోజనాలు లేదా బాధ్యతలన్నిటినీ లేదా కొన్నిటినీ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కేటాయించకూడదు లేదా బదిలీచేయకూడదు. రుణగ్రహీతల సమ్మతి లేదా రిఫరెన్స్ లేకుండానే, ఈ ఒప్పందం కింద తనకు గల హక్కులు, ప్రయోజనాలు మరియు బాధ్యతలన్నిటినీ లేదా కొన్నిటిని మరొక వ్యక్తి ఎవరికైనా మొత్తం లేదా భాగాల్లో విక్రయించడానికి, కేటాయించడానికి, సెక్యూరిటైజ్ చేయడానికి, నొవేట్ లేదా బదిలీచేయడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది. వీటిని ఎఫ్ఐసిసిఎల్ నిర్ణయించిన నియమ నిబంధనలపై మరియు విధానంలో చేయవచ్చు. ఇలా చేసిన విక్రయం, కేటాయింపు లేదా బదిలీకి రుణగ్రహీతలు కట్టుబడివుండాలి.

**3.4** రుణగ్రహీతలు సమర్పించిన ఏదైనా వాస్తవాన్ని లేదా సమాచారాన్ని నిర్ధారించుకోవడానికి ఒకరు లేదా ఎక్కువ పక్షాలను నియమించడానికి మరియు/లేదా ఎఫ్ఐసిసిఎల్‌కి బకాయివున్న మొత్తాలను పొందడానికి/రికవర్ చేసుకోవడానికి లేదా రుణం కింద చెల్లించని మొత్తాలను ఎఫ్ఐసిసిఎల్  తరఫున వసూలు చేయడానికి, రుణగ్రహీతల కార్యాలయం లేదా నివాసానికి వెళ్ళడానికి, బకాయివున్న మొత్తాలను పొందడానికి, ఎఫ్ఐసిసిఎల్‌కి అవసరమైన చర్యలన్నిటినీ తీసుకునే అధికారాన్ని ఇలాంటి తృతీయ పక్షాలకు బదిలీచేయడానికి లేదా అప్పగించడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి సంపూర్ణ అధికారం ఉందని, మరియు ఇలాంటి ఉద్దేశాలకు సముచితమని  తృతీయ పక్షం పరిగణించిన విధంగా చట్టబద్ధ చర్యలన్నిటినీ తీసుకుంటారని రుణగ్రహీతలు గుర్తిస్తున్నారు మరియు అంగీకరిస్తున్నారు.

**3.5** రుణగ్రహీతలకు ఇవ్వడానికి/మంజూరుచేయడానికి ముందస్తు–షరతుగా, రుణగ్రహీతలకు సంబంధించిన సమాచారాన్ని మరియు వివరాలను, రుణగ్రహీతలు పొందిన ఏదైనా అరువు సదుపాయం యొక్క సమాచారం మరియు డేటాను మరియు/లేదా రుణగ్రహీతలు డిఫాల్ట్ అయితే అందుకు సంబంధించిన సమాచారం మరియు డేటాను ఎఫ్ఐసిసిఎల్‌కి గల ఏదైనా లేదా భవిష్యత్తులో వ్యాపార ఒప్పందం ఉండే ఏదైనా వ్యాపార సంస్థకు, బ్యాంకులకు, ఆర్థిక సంస్థలకు, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (ఇండియా) లిమిటెడ్‌తో మరియు ఏవైనా ఇతర క్రెడిట్ బ్యూరోలతో, ఏజెన్సీలతో, చట్టబద్ధ సంస్థలతో అవసరమైనట్లుగా లేదా ఎఫ్ఐసిసిఎల్ ఉపయుక్తమని భావించిన విధంగా మార్చుకోవడానికి, పంచుకోవడానికి, వెల్లడించడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది. ఇంకా, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలియజేసినట్లుగా బ్యాంకులు/ఆర్థిక సంస్థలు మరియు/లేదా ఏవైనా ఇతర క్రెడిట్ గ్రాంటర్లు లేదా రిజిస్టర్డు యూజర్స్ తయారుచేసిన ప్రొడక్ట్ లేదా ప్రాసెస్‌డ్ సమాచారం మరియు డేటాను పరిశీలించేందుకు సమర్పించడానికి కూడా క్రెడిట్ బ్యూరోలకు రుణగ్రహీతలు అనుమతిస్తున్నారు మరియు ధృవీకరిస్తున్నారు.

**3.6** రుణగ్రహీతలకు మరియు వాళ్ళ అకౌంట్‌లకు మరియు లేదా ఏవైనా సదుపాయాలు, తీసుకున్న ఏదైనా సెక్యూరిటి, చేసిన లావాదేవలను మరియు ఎఫ్ఐసిసిఎల్‌కి చెల్లించవలసిన బ్యాలెన్స్‌లతో సహా ఎఫ్ఐసిసిఎల్‌తో గల డీలింగ్ అనుబంధానికి సంబంధించిన సమాచారాన్ని వెల్లడిస్తామని రుణగ్రహీతలు ఇందుమూలంగా ఎఫ్ఐసిసిఎల్, దాని అధికారులు మరియు ఏజెంట్లుకు సమ్మతి ఇస్తున్నారు.

(I) ఎఫ్ఐసిసిఎల్ యొక్క ప్రొఫెషనల్ అడ్వయిజర్‌లు మరియు సర్వీసు ప్రొవైడర్లు;

(ii) ఏ ఒప్పందం కిందైనా ఎఫ్ఐసిసిఎల్ యొక్క హక్కు లేదా బాధ్యత దేనికి సంబంధించైనా ఎవరైనా వాస్తవ లేదా కాబోయే ఎసైనీ, నోవటీ, ట్రాన్సఫరీ, పార్టిసిపెంట్ లేదా సబ్ పార్టిసిపెంట్.

(iii) ఎఫ్ఐసిసిఎల్‌కి ఇచ్చిన లేదా ఇది ఇచ్చిన సర్వీసులకు సంబంధించిన ఉద్దేశాల కోసం అరువు రక్షణ లేదా ఆర్థిక మద్దతు యొక్క ఏదైనా రేటింగ్ ఏజెన్సీ, ఇన్సూరర్ లేదా డైరెక్ట్ లేదా ఇన్‌డైరెక్టర్ ప్రొవైడర్.

4. ఆర్బిట్రేషన్

**4.1** ఈ ఒప్పందానికి సంబంధించి ఉత్పన్నమయ్యే అన్ని వివాదాలు, విభేదాలు మరియు/లేదా క్లెయిమ్‌లు అన్నిటినీ ఆర్బిట్రేషన్ మరియు కన్సిలియేషన్ చట్టం, 1996 లేదా దానికి చేసిన ఏవైనా చట్టబద్ధ సవరణల్లోని నిబంధనలకు అనుగుణంగా ఆర్బిట్రేషన్ ద్వారా పరిష్కరించబడతాయి మరియు ఎఫ్ఐసిసిఎల్ నామినేట్‌చేసే/నియమించే ఏకైక ఆర్బిట్రేటర్ ద్వారా ఆర్బిట్రేషన్‌కి పంపబడతాయి. ఇలా నియమించబడిన వ్యక్తి చనిపోతే, ఆర్బిట్రేటర్‌గా ఉండటానికి నిరాకరిస్తే, నిర్లక్ష్యం చేస్తే, అశక్తుడైతే లేదా అసమర్థుడైతే, ఆర్బిట్రేటర్‌గా పనిచేసేందుకు మరొక వ్యక్తిని ఎఫ్ఐసిసిఎల్ నియమించవచ్చు. తాత్కాలిక తీర్పుతో సహా ఇచ్చిన తీరు అంతిమం మరియు సంబంధిత పక్షాలన్నీ దీనికి కట్టుబడివుండాలి. ఆర్బిట్రేషన్ ప్రొసీడింగ్స్‌ని నిర్వహించేందుకు తాను పాటించే ప్రక్రియను ఆర్బిట్రేటర్ ఎప్పటికప్పుడు పొందుపరచవచ్చు మరియు తాను సముచితమని భావించిన విధానంలో ఆర్బిట్రేషన్ ప్రొసీడింగ్స్‌ని నిర్వహిస్తారు. రుణ సారాంశ షెడ్యూలులో పొందుపరిచిన చోట ఆర్బిట్రేషన్ ప్రొసీడింగ్స్ నిర్వహించబడతాయి. ఇక్కడ ఇవ్వబడిన ఆర్బిట్రేషన్ క్లాజుకు లోబడి, రుణ సారాంశం షెడ్యూలులో పేర్కొన్న స్థలంలో కాంపిటెంట్ కోర్టులకు ఈ ఒప్పందం నుంచి ఉత్పన్నమయ్యే ఏదైనా విషయం లేదా లీగల్ ప్రొసీడింగ్స్‌పై ప్రత్యేక అధికార పరిధి ఉంటుంది. అయితే మరొక కోర్టు లేదా ట్రిబ్యునల్‌లో ప్రొసీడింగ్స్‌ని దాఖలు చేయడానికి రుణదాతకు గల హక్కులను ఇది పరిమితం చేయదు.

5. సంకీర్ణమైనవి

**5.1** ఈ ఒప్పందంలోని ఏదైనా నిబంధన లేదా ప్రొవిజన్‌ని కోర్టు చెల్లనిదిగా ప్రకటిస్తే, ఈ ఒప్పందంలోని మిగతా నిబంధనలు మరియు ప్రొవిజన్‌లు కుంటుపడవు మరియు సంపూర్ణంగా అమలులో ఉంటాయి.

**5.2** దరఖాస్తు ఫారంలో మరియు దరఖాస్తుతో పాటు సమర్పించిన డాక్యుమెంట్లలో ఇచ్చిన/నింపిన పర్టిక్యులర్స్ మరియు వివరాలన్నీ నిజం, కరెక్టు, సంపూర్ణం మరియు అన్ని విషయాలలోనూ తాజావని మరియు రుణం మంజూరు చేయాలన్న నిర్ణయాన్ని ప్రభావితం చేసే ఏ భౌతిక అంశాన్ని కూడా దాచిపెట్టలేదని రుణగ్రహీతలు ప్రకటిస్తున్నారు.

**5.3** ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్న అధికారులు మరియు దీనికి అనుగుణంగా కుదుర్చుకున్న డాక్యుమెంట్లు సరిగ్గా మరియు సంపూర్ణంగా కార్యాలయంలో ఉండాలి మరియు వీటిని కుదుర్చుకునేందుకు సంపూర్ణంగా అధికారం ఉండాలి.

**5.4** ఈ ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి, డెలివర్‌చేయడానికి మరియు అమలుపరచడానికి రుణగ్రహీతలకు సంపూర్ణ అధికారం, సామర్థ్యం మరియు అథారిటి ఉన్నాయి మరియు ఈ ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి, డెలివర్‌చేయడానికి మరియు అమలుపరచడానికి అవసరమైన చర్యలన్నిటినీ (కార్పొరేట్, చట్టబద్ధ లేదా ఇతరత్రా) తీసుకున్నారు.

**5.5** ఈ ఒప్పందం కింద రుణగ్రహీత డిఫాల్ట్ అయితే లేదా ఏదైనా నిబంధనలను ఉల్లంఘిస్తే ఎఫ్ఐసిసిఎల్‌కి ప్రాప్తించే ఏదైనా హక్కు, అధికారం లేదా పరిష్కారాన్ని వినియోగించుకోవడంలో జాప్యం జరిగితే లేదా వదిలేస్తే, ఎఫ్ఐసిసిఎల్‌కి గల ఏదైనా హక్కు, అధికారం లేదా పరిష్కారాన్ని కుంటుపరచదు లేదా ఇలాంటి ఉల్లంఘన లేదా డిఫాల్ట్‌ని మాఫీ చేసినట్లుగా పరిగణించకూడదు లేదా ఏదైనా ఏక ఉల్లంఘన లేదా డిఫాల్ట్ మాఫీని ఏదైనా ఇతర ఉల్లంఘన లేదా డిఫాల్ట్‌ని మాఫీచేసినట్లుగా భావించకూడదు. ఒప్పందంలో ఎఫ్ఐసిసిఎల్‌కి ఇచ్చిన హక్కులు మరియు పరిష్కారాలు సంచితమైనవి మరియు చట్ట ప్రకారం కల్పించిన ఏవైనా ప్రత్యేక హక్కులు లేదా పరిష్కారాలు కావు.

**5.6** అన్‌బ్యాంక్‌డ్ చెక్కులను ధ్వంసం చేయుట: రుణానికి సంబంధించి ఎఫ్ఐసిసిఎల్‌కి రుణగ్రహీతలు జారీచేసి ప్రస్తుతం ఎఫ్ఐసిసిఎల్ కస్టడీలో  ఉన్న ఏవైనా అన్‌బ్యాంక్‌డ్/వాడని చెక్కులను మెచ్యూరిటి లేదా ప్రీపేమెంట్ రూపంలో లేదా తదుపరి నోటీసు లేకుండా ఇతరత్రా రుణాన్ని చెల్లించినమీదట ఖాతాను మూసివేసిన వెంటనే రద్దుచేయబడతాయి/ధ్వంసం చేయబడతాయి.

**5.7** ఈ ఒప్పందానికి అనుగుణంగా రుణగ్రహీతలకు ఎఫ్ఐసిసిఎల్ ఇవ్వవలసివచ్చే ఏదైనా నోటీసు/లేఖ, రుణ సారాంశ షెడ్యూలులో పేర్కొన్న చిరునామాలకు రాతపూర్వకంగా పంపబడుతుంది. రుణగ్రహీతలు ఎఫ్ఐసిసిఎల్‌కి పంపే ఏదైనా రాతపూర్వక నోటీసును రుణ సారాంశ నోటీసులో పేర్కొన్న బ్రాంచి చిరునామాకు రిజిస్టర్డు/ప్రీపెయిడ్ పోస్టులో పంపాలి. తన చిరునామాలో ఏదైనా మార్పు ఉంటే వారం రోజుల లోపు ఎఫ్ఐసిసిఎల్‌కి రుణగ్రహీత తెలియజేయాలి.

రుణగ్రహీత ☒ సహ–రుణగ్రహీత ☒ ఎఫ్ఐసిసిఎల్ తరఫున అధీకృత సంతకందారు

**5.8** ఈ ఒప్పందానికి జతచేసిన రుణ సారాంశ షెడ్యూల్ ఈ ఒప్పందంలో అంతర్గత భాగంగా ఉంటుంది, వీటికి సంబంధించిన నిబంధనలను ఇక్కడ ఇచ్చిన విధంగా.

**5.9** ఒప్పంద నిబంధనలలోని వివరాలన్నీ రుణగ్రహీతల సమక్షంలో నింపబడ్డాయి మరియు రుణం యొక్క నియమ నిబంధనలన్నిటినీ చదివామని మరియు అర్థంచేసుకున్నామని రుణగ్రహీతలు అంగీకరిస్తున్నారు. ఒప్పందం మరియు ఇతర డాక్యుమెంట్లు యొక్క పై నియమ నిబంధనలన్నీ రుణగ్రహీతలకు వాళ్ళకు అర్థమయ్యే భాషలో వివరించడం జరిగింది మరియు నియమ నిబంధనల యొక్క పూర్తి అర్థాన్ని వాళ్ళు అర్థంచేసుకున్నారు మరియు ఈ ఒప్పందంలోని విషయాన్ని నిర్ధారించుకొని అర్థంచేసుకున్న తరువాత సంతకం చేశారు.

**5.10** ఓవర్‌రైడింగ్ ప్రభావం: ఈ ఒప్పందం మరియు దీనికి జతచేసిన లేదా దీనిలో ప్రస్తావించిన ఏవైనా ఇతర డాక్యుమెంట్లు అన్నీ ఇక్కడ ఇవ్వబడిన నియమ నిబంధనలన్నిటినీ ఏకీకరిస్తున్నాయి, మరియు విషయానికి సంబంధించిన అన్ని మౌఖిక సంప్రదింపులు మరియు పూర్వ రైటింగ్‌లను రద్దుచేస్తున్నాయి, ఈ ఒప్పందానికి ముందు జారీచేసిన మంజూరు లేఖలోని నిబంధనలు మినహా, మరియు ఈ ఒప్పందంలోని నిబంధనలతో సంఘర్షణ లేకుండా ఉంటాయి. ఈ ఒప్పందంలోని మరియు దీనికి జతచేసిన లేదా ఇక్కడ ప్రస్తావించిన ఏదైనా ఒప్పందం లేదా డాక్యుమెంట్లలోని నియమ నిబంధనల విషయంలో సంఘర్షణ కలిగితే, ఈ ఒప్పందంలోని నియమ నిబంధనలు అమలులో ఉంటాయి.

**5.11** ఎఫ్ఐసిసిఎల్ యొక్క అధీకృత అధికారి ఈ ఒప్పందంపై సంతకం చేసిన తేదీ నుంచి ఈ ఒప్పందం అమలులోకి వస్తుందని మరియు చట్టబద్ధంగా బద్ధమై ఉంటుందని రుణగ్రహీతలు అంగీకరిస్తున్నారు.

సాక్షి సమక్షంలో ఇక్కడి పక్షాలు ఈ ప్రజెంట్‌లను ఇక్కడ పైన రాసిన మొదటి రోజు, నెల మరియు సంవత్సరం నాడు కుదుర్చుకున్నారు/కుదుర్చుకోవడానికి కారణమయ్యారు.

| | | |
|---|---|---|
| రుణగ్రహీతల కోసం | | |
| రుణగ్రహీత పేరు<br>........................................................................<br>అధీకృత సంతకందారు పేరు (యాజమాన్య, భాగస్వామ్య సంస్థలు<br>మరియు కంపెనీలు)<br>........................................................................ | | ☒<br>..........................................<br>(సంతకం) |
| సహ– రుణగ్రహీత పేరు<br>........................................................................<br>అధీకృత సంతకందారు పేరు (యాజమాన్య, భాగస్వామ్య సంస్థలు<br>మరియు కంపెనీలు)<br>........................................................................ | | ☒<br>..........................................<br>(సంతకం) |
| ఫుల్లెర్టాన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ తరపున<br>అధీకృత సంతకందారు పేరు:<br>........................................................................ | | ☒<br>..........................................<br>(సంతకం) |

## రుణ ఒప్పందానికి

## రుణ సారాంశ షెడ్యూలు

ఈ రుణ సారాంశ షెడ్యూలు ఇక్కడ పేరు ఇవ్వబడిన రుణగ్రహీతలకు మరియు ఫుల్లెర్టాన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్‌కి మధ్య ______________________________ తేదీన కుదిరిన రుణ ఒప్పందంలో (''రుణ ఒప్పందం'') అంతర్భాగంగా ఉంటుంది మరియు రుణ ఒప్పందంతో కలిపి చదవాలి.

రుణ సదుపాయం విశదీకరణ

| వ.సంఖ్య | వివరాలు | | వివరాలు |
|---|---|---|---|
| 1 | దరఖాస్తు రిఫరెన్స్ నం./<br>రుణ ఖాతా నం. | : | |
| 2 | ఎఫ్ఐసిసిఐఎల్ బ్రాంచి కార్యాలయం చిరునామా | : | |
| 3 | రుణగ్రహీతల మరియు సహరుణగ్రహీతల పేరు మరియు చిరునామా | :<br>:<br>:<br>: | పేరు: ____________________<br>చిరునామా: ____________________<br>పేరు: ____________________<br>చిరునామా: ____________________ |
| 4 | రుణ మొత్తం | : | రూ. ____________________/-<br>(____________________రూపాయలు మాత్రమే) |
| 5 | వడ్డీ రేటు | : | బ్యాలెన్స్ తగ్గిపోయే ప్రాతిపదికన ఏడాదికి______________% (ఫిక్స్‌డ్ రేటు) |
| 6 | రుణ వ్యవధి | : | ____________ నెలలు |
| 7 | అదనపు వడ్డీ (చెల్లింపు డిఫాల్ట్‌లకు వర్తిస్తుంది) | : | అవుట్‌స్టాండింగ్ అసలు రుణ మొత్తాలపై నెలకు 0.75%కి (జీరో పాయింట్ ఏడు అయిదు శాతం) మించని మొత్తం. |
| 8 | డాక్యుమెంటేషన్ ఫీజు/చార్జీలు | : | రూ.________________కి మించని మొత్తం, దీనిలో ప్రీ ఇఎంఐ వడ్డీ/స్టాంపు ఫీజు ఉంటాయి. |
| 9 | పన్నులు మరియు సుంకాలు | : | పైన లేదా రుణ ఒప్పందంలో ఎక్కడైనా సూచించబడిన చార్జీలన్నీ సర్వీసు ట్యాక్స్ మరియు దానిపై సెస్‌లతో సహా వీటిపై వర్తించిన విధంగా పన్నులు మరియు చట్టబద్ధ సుంకాలన్నీ కాకుండా. |

☒

☒

## పునర్‌చెల్లింపు షెడ్యూలు

| చెల్లించవలసిన ఈక్వేటెడ్ మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్ (ఇఎంఐ) సంఖ్య | మొదటి ఇఎంఐ ప్రారంభమైన తేదీ | చివరి ఇఎంఐ గడువు తేదీ |
|---|---|---|
| | | |
| వాయిదాల సంఖ్య | ప్రతి ఇఎంఐ గడువు తేదీ | ఇఎంఐ మొత్తం |
| మొదట ______________ వాయిదాకు | | రూ. ____________________/- |
| __________ నుంచి __________ వాయిదాకు | | రూ. ____________________/- |
| ఆర్బిట్రేషన్ మరియు అధికార పరిధి స్థలం | | |

☒

| రుణగ్రహీతల కోసం | |
|---|---|
| రుణగ్రహీత పేరు:<br>..........................................................<br>అధీకృత సంతకందారు పేరు<br>(యాజమాన్య, భాగస్వామ్య సంస్థలు మరియు కంపెనీలు)<br>.......................................................... | ☒<br>..........................................<br>(సంతకం) |
| సహ– రుణగ్రహీత పేరు<br>..........................................................<br>అధీకృత సంతకందారు పేరు (యాజమాన్య, భాగస్వామ్య సంస్థలు మరియు కంపెనీలు)<br>.......................................................... | ☒<br>..........................................<br>(సంతకం) |
| ఫుల్లెర్టాన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ తరపున సంతకందారు పేరు:<br>.......................................................... | ☒<br>..........................................<br>(సంతకం) |

# చార్జీల షీట్

| | | | |
|---|---|---|---|
| 1 | చెక్కు/నగదు కలెక్షన్ (ఒక్కో కలెక్షన్‌కి) | : | ఒక్కో సందర్భానికి రూ. 300/–కి మించని మొత్తం |
| 2 | పోస్టు డేటెడ్ చెక్కుల స్థానంలో ఇసిఎస్‌ని ఎంచుకున్నందుకు స్వాప్ చార్జీలు (ఒక్కో సందర్భానికి) | : | ఒక్కో సందర్భానికి రూ. 500/–కి మించని మొత్తం |
| 3 | ఇసిఎస్ కోసం బ్యాంకును మార్చినందుకు స్వాప్ చార్జీలు (ఒక్కో సందర్భానికి) | : | ఒక్కో సందర్భానికి రూ. 500/–కి మించని మొత్తం |
| 4 | లోన్ క్యాన్సిలేషన్ చార్జీలు (మొదటి ఇఎంఐకి ముందు రుణం రద్దుచేయబడితే) | : | ఒక్కో సందర్భానికి రూ. 1000/–కి మించని మొత్తం |
| 5 | చెక్కు/ఇసిఎస్ డిజ్‌హానర్ చార్జీలు (ఒక్కో సమర్పణకు ఒక్కో చెక్కు/ఇసిఎస్ డిజానర్‌కి) | : | ఒక్కో సందర్భానికి రూ. 30/–కి మించని మొత్తం |
| 6 | ప్రీపేమెంట్ చార్జీలు | : | (a) రుణాన్ని పాక్షికంగా ప్రీపేమెంట్ చేసేందుకు అనుమతించబడదు.<br>(b) చెల్లించవలసివున్న వడ్డీతో పాటు రుణం మొత్తాన్ని ప్రీపేమెంట్ చేస్తే:<br>• ఒప్పందం తేదీ నుంచి 0 నుంచి 17 నెలలు: : ప్రీపేమెంట్ తేదీ నాటికి చెల్లించవలసివున్న అసలు రుణ మొత్తంలో 7%;<br>• ఒప్పందం తేదీ నుంచి 18 నుంచి 23 నెలలు: : ప్రీపేమెంట్ తేదీ నాటికి చెల్లించవలసివున్న అసలు రుణ మొత్తంలో 5%;<br>• ఒప్పందం తేదీ నుంచి24 నుంచి 35 నెలలు: : ప్రీపేమెంట్ తేదీ నాటికి చెల్లించవలసివున్న అసలు రుణ మొత్తంలో 3%;<br>లేదా ఎప్పటికప్పుడు ఎఫ్ఐసిసిఎల్ తెలియజేసిన విధంగా ఇతర మొత్తం.<br>(c) ఒప్పందం తేదీ నుంచి 36 నెలల తరువాత ప్రీపేమెంట్ చేస్తే ప్రీపేమెంట్ చార్జీలు వర్తించవు. |
| 7 | రీఫండ్‌కి ప్రాసెసింగ్ ఫీజు | : | ఒక్కో సందర్భానికి రూ. 250/–కి మించని మొత్తం |

కస్టమర్ సంతకం

.................................................................... ............................................ ☒

(సంతకం)

రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత సంతకం చేయాలి

## డిమాండ్ ప్రామిసరీ నోట్

తేదీ: ____________________

స్థలం: ____________________

డిమాండు చేసినప్పుడు లేదా ఆర్డరు వేసినప్పుడు మేఫ్ టవర్స్, 3వ అంతస్తు, పాత నం. 307, కొత్త నం. 165, పూలమల్లె హై రోడ్డు, మదురవోయల్, చెన్నై-600095, తమిళనాడు చిరునామాలో రిజిస్టర్డు కార్యాలయం గల ఫుల్లెర్టాన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్‌కి (''ఎఫ్ఐసిసిఎల్'') రూ. ....................................................................................................................................................................................................................................................../- ☒ మొత్తాన్ని...........................................................................రూపాయలు మాత్రమే) అందిన విలువకు నెలవారి రెస్ట్‌తో ఏడాదికి మదింపుజేసిన .............. % వడ్డీ రేటుతో వడ్డీతో నేను/మేము.........................................చెల్లిస్తాము. చెల్లింపుకు మరియు నోటింగ్‌కి మరియు నోట్ ప్రొటెస్ట్‌కి సమర్పణను ఇందుమూలంగా బేషరతుగా మరియు తిరుగులేని విధంగా మాఫీ చేస్తున్నాము.

ఒకరి కంటే ఎక్కువ మంది సంతకందారులు లేని చోట ప్రతి సంతకందారు యొక్క బాధ్యత ఉమ్మడిగా మరియు అనేక మందిపై ఉంటుంది.

| | |
|---|---|
| రుణగ్రహీత పేరు ______________________ | ఇక్కడ రూ. 1/- రెవిన్యూ స్టాంపు అతికించాలి (X) రుణగ్రహీత |
| సహ-రుణగ్రహీత పేరు ______________________ | ఇక్కడ రూ. 1/- రెవిన్యూ స్టాంపు అతికించాలి (X) సహ-రుణగ్రహీత |
| సహ-రుణగ్రహీత పేరు ______________________ | ఇక్కడ రూ. 1/- రెవిన్యూ స్టాంపు అతికించాలి (X) సహ-రుణగ్రహీత |
| సహ-రుణగ్రహీత పేరు ______________________ | ఇక్కడ రూ. 1/- రెవిన్యూ స్టాంపు అతికించాలి (X) సహ-రుణగ్రహీత |

(గమనిక: (X) సంతకం రెవిన్యూ స్టాంపును దాటి వెళ్ళకూడదు.)

## రుణం సొమ్ము వితరణ కోసం నిర్దేశనం

తేదీ:

టు,

ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్
.........................................
.........................................
.........................................
.........................................

విషయం: రుణవితరణ కోసం అధీకృతం

**సార్,**

.................................................. రుణ సదుపాయం మంజూరు కోసం దరఖాస్తు చూడండి. దయచేసి ఇక్కడ ఇవ్వబడిన వివరాలు మరియు పేరు ప్రకారం రుణ వితరణ చెక్కు తయారుచేయండి.

| పేయీ పేరు | మొత్తం (రూ.) |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |

☒

పైన పేరు ఇవ్వబడిన పేయీ పేరుతో రుణం సొమ్మును వితరణ చేయడం రుణ సదుపాయానికి సంబంధించి నా/మా బాధ్యతలను ప్రభావితం చేయదు.
పైన పేరు ఇవ్వబడిన పేయీ పేరుతో రుణం సొమ్మును వితరణ చేయడాన్ని నాకు/మాకు రుణం మంజూరుచేసినట్లుగా, నేను/మేము వినియోగించుకున్నట్లుగా భావించబడుతుంది.

ధన్యవాదాలు

రుణగ్రహీత పేరు ................................................................................ ........................................ (సంతకం) ☒

అధీకృత సంతకందారు పేరు (భాగస్వామ్య, యాజమాన్య సంస్థలు మరియు కంపెనీల కోసం)

........................................................................................................................

సహ-రుణగ్రహీత పేరు............................................................................ ........................................ (సంతకం) ☒

అధీకృత సంతకందారు పేరు (భాగస్వామ్య, యాజమాన్య సంస్థలు మరియు కంపెనీల కోసం)

........................................................................................................................

ధృవీకరణ

నాకు/మాకు రుణ మొత్తం వితరణ దిశగా ఈ కింది వివరాలు గల చెక్కు అందిందని నేను/మేము ధృవీకరిస్తున్నాము.

| చెక్కు సం. | మొత్తం | తేదీ | బ్యాంకు పేరు | ఎవరిపేరుతో |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |

☒

ధన్యవాదాలు

రుణగ్రహీత పేరు ................................................................................ ........................................ (సంతకం) ☒

అధీకృత సంతకందారు పేరు (భాగస్వామ్య, యాజమాన్య సంస్థలు మరియు కంపెనీల కోసం)

........................................................................................................................

సహ-రుణగ్రహీత పేరు ............................................................................ ........................................ (సంతకం) ☒

అధీకృత సంతకందారు పేరు (భాగస్వామ్య, యాజమాన్య సంస్థలు మరియు కంపెనీల కోసం)

........................................................................................................................

## నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా రుణ వితరణ కోసం దరఖాస్తు ఫారం

తేదీ: [ ]

టు,

ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

____________________________________

____________________________________

____________________________________

**విషయం: నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ స్కీమ్ ద్వారా ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా రుణ వితరణ**

రిఫరెన్స్: రుణ దరఖాస్తు రిఫరెన్సనం. :[ ]

రుణ ఖాతా నంబరు: :[ ]

**డియర్ సార్,**

నా/మా రుణ దరఖాస్తుకు సంబంధించి, మంజూరు చేసిన మొత్తం రూ.________________/-
________________________________________ని________________________ రూపాయలు మాత్రమే)ని ఈ కింది వివరాల ప్రకారం (డాక్యుమెంటేషన్ చార్జీలు మరియు ప్రాసెసింగ్ చార్జీలను మినహాయించిన తరువాత) నేరుగా రెమిట్ చేయడానికి నేను/మేము ఇందుమూలంగా బేషరతుగా ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్‌కి (''ఐఎఫ్‌సిఐఎల్'') నిర్దేశనం ఇస్తున్నాము:

లబ్ధిదారుని వివరాలు

| | | |
|---|---|---|
| లబ్ధిదారుని బ్యాంకు పేరు | : | |
| లబ్ధిదారుని బ్యాంకు అకౌంట్ పేరు | : | |
| లబ్ధిదారుని బ్యాంకు అకౌంట్ # | : | |
| లబ్ధిదారుని బ్యాంకు అకౌంట్ రకం | : | ☐ సేవింగ్ ☐ కరెంట్ ☐ నగదు క్రెడిట్ |
| లబ్ధిదారుని బ్యాంకు పేయబుల్ లొకేషన్ | : | |
| లబ్ధిదారుని బ్యాంకు బ్రాంచి ఐఎఫ్ఎస్‌సి కోడ్ | : | |
| ఎంఐసిఆర్ కోడ్ | : | |
| రెమిట్ చేయవలసిన సొమ్ము | : | |

☒

నేను/మేము ప్రకటించునది ఏమనగా:

- పైన ఇచ్చిన వివరాలు నాకు/మాకు తెలిసినంత వరకు నిజం, కరెక్టు మరియు సంపూర్ణం. చెల్లింపు ఇన్‌స్ట్రక్షన్‌లో ఇచ్చిన వివరాల ఖచ్చితత్వానికి నేను/మేము బాధ్యులమవుతాము.
- ఐఎఫ్‌సిఐఎల్ కనుక మంచి విశ్వాసంతో మరియు ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ కోసం నిర్దేశనల అనువర్తన కోసం పేమెంట్ నిర్దేశనాన్ని ఐఎఫ్‌సిఐఎల్ అమలుచేస్తే ఇలాంటి పేమెంట్ నిర్దేశనానికి నేను/మేము కట్టుబడివుంటాము.
- పైన తెలియజేసిన సదరు లబ్ధిదారుని పేరుతో రుణ వితరణను జారీచేస్తే దాన్ని నాకు/మాకు మంజూరు చేసిన రుణంగా మరియు నేను/మేము దాన్ని వినియోగించుకున్నట్లుగా పరిగణించబడుతుంది. రుణ వితరణను పైన పేరు ఇవ్వబడిన లబ్ధిదారుని పేయీ పేరుతో చేస్తే రుణ సదుపాయానికి సంబంధించి నా/మా బాధ్యతను అది ప్రభావితం చేయదు.
- అసంపూర్ణ సమాచారం, ట్రాన్స్‌మిషన్, డెలివరీలో జాప్యం లేదా ఎలక్ట్రానిక్ మెసేజ్ డెలివర్ కాకపోవడం లేదా డెలివరీ లేదా ట్రాన్స్‌మిషన్‌లో ఏదైనా తప్పు లేదా దోషం కలిగితే లేదా నియంత్రణలో లేని ఏదైనా చర్య సంగటన జరగడం వల్ల కలిగే ఏదైనా నష్టం లేదా డేమేజ్‌కి ఐఎఫ్‌సిఐఎల్ బాధ్యురాలు కాదు. పై వాటితో నిమిత్తం లేకుండా, ఫండ్స్ ట్రాన్స్‌ఫర్‌లో ఏదైనా జాప్యం జరిగితే లేదా ఫుల్లెర్టన్ ఇండియా పరంగా జరిగిన ఏదైనా నిర్లక్ష్యం వల్ల చెల్లింపు నిర్దేశన అనుసారం ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ అమలులో ఏదైనా దోషం కారణంగా ఏదైనా నష్టం కలిగితే, ఫుల్లెర్టన్ ఇండియా బాధ్యత చెల్లింపులో జరిగిన కాలానికి బ్యాంకు రేటు చొప్పున వడ్డీ చెల్లింపు మేరకు పరిమితమవుతుంది.
- నేను/మేము ఈ దరఖాస్తు ఫారంలో ఇచ్చిన తప్పు సమాచారం వల్ల క్రెడిట్ కాకపోతే ఏదా రెమిటెన్స్ మొత్తాన్ని తప్పుడు లబ్ధిదారునికి క్రెడిట్ అయితే ఫుల్లెర్టన్ ఇండియాను బాధ్యురాలినిగా చేయకూడదు.
- లబ్ధిదారుని బ్యాంకు ఇన్‌వర్డ్ రెమిటెన్స్‌పై చార్జీలు విధించవచ్చు మరియు దీన్ని రెమిట్ చేసిన మొత్తం నుంచి మినహాయించవచ్చు.

నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ('ఎన్ఇఎఫ్‌టి') నిర్దేశనలన్నీ తిరుగులేనివని మరియు ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేసిన రెమిటెన్స్‌లకు సంబంధించి స్టాప్ పేమెంట్ నిర్దేశనం ఇచ్చే సదుపాయం లేదని నాకు అర్థమైంది.

ధన్యవాదాలతో,

మీ విశ్వాసపాత్రుడు

| రుణగ్రహీతల మరియు సహ రుణగ్రహీతల పేరు | | (సంతకం) |
|---|---|---|
| పేరు: ........................................................................................ | | ............................................ ☒<br>(సంతకం) |
| పేరు: ........................................................................................ | | ............................................ ☒<br>(సంతకం) |

# అత్యంత ముఖ్య నియమ నిబంధనలు

## దయచేసి సంతకం చేయడానికి ముందు జాగ్రత్తగా చదవండి

## ఎక్నాలెడ్జ్‌మెంట్ ఫారం

తేదీ: [ ]

నేను/మేము దరఖాస్తు రిఫరెన్స్ నం. ……………………………….. మరియు నేను/మేము ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్‌తో (''ఎఫ్ఐసిసిఎల్'') తేదీ ………………… న కుదుర్చుకున్న రుణ ఒప్పందాన్ని ప్రస్తావిస్తున్నాము. నాకు/మాకు ఈ కింది సమాచారం ఇవ్వబడింది మరియు దీన్ని అంగీకరిస్తున్నాము మరియు ఆ ప్రకారంగా పై ఒప్పందాన్ని నింపాము:

| | | |
|---|---|---|
| రుణ మొత్తం | : | రూ. |
| తగ్గిపోయే బ్యాలెన్స్‌పై వడ్డీ రేటు (ఏడాదికి %) | : | |
| సమాన ఫ్లాట్ వడ్డీ రేటు (ఏడాదికి%)* | : | |
| రుణ వ్యవధి నెలల్లో | : | |
| నెలవారి వాయిదా మొత్తం (ఇఎంఐ) | : | రూ. |
| మొత్తం ఫీజు (రుణ డాక్యుమెంటు ఫీజు, ప్రీ ఇఎంఐ ఏదైనా ఉంటే, కలిపి) | : | రూ. |
| బీమా ప్రీమియం చార్జీలు | : | రూ. |
| ఐహెచ్ఒ చార్జీలు | : | రూ. |

☒

*పైన పేర్కొన్న ఫ్లాట్ వడ్డీ రేటు ఉదాహరణ కోసం మాత్రమే ఇవ్వబడిందని, రుణంపై వడ్డీని నెలవారి రెస్ట్‌తో చక్రగతి ప్రాతిపదికపై తగ్గిపోయే బ్యాలెన్స్‌పై విధిస్తారని నాకు/మాకు తెలుసు.

ఫ్లాట్ రేటును ఈ కింది విధంగా లెక్కకడతారు:

$$\text{వడ్డీ రేటు \%} = \frac{(\text{ఇఎంఐ X వ్యవధి నెలల్లో})\text{-అసలు X 100}}{\text{అసలు X వ్యవధి సంవత్సరాల్లో}}$$

నేను/మేము ధృవీకరించునది ఏమనగా:

- పైన ఇవ్వబడినవి పై రుణం యొక్క అత్యంత ముఖ్యమైన నిబంధనలు మరియు రుణం యొక్క ఇతర నియమ నిబంధనలన్నీ రుణ ఒప్పందంలో తెలియజేసినట్లుగా ఉంటాయి.
- ఏవైనా చార్జీలను విధించే ముందు లేదా విధించేవాటిలో ఏదైనా మార్పు లేదా ఇలాంటి విధింపు నిర్దేశనాన్ని ఎఫ్ఐసిసిఎల్ ముందుగా తెలియజేసి ఆ తరువాత అమలుచేయడం తప్పనిసరి కాదనే విషయం నాకు/మాకు తెలుసు.
- ఒకవేళ డిఫాల్ట్ అయితే నోటీసు ఇవ్వకుండానే లేదా పైన తెలియజేసిన నియమ నిబంధనలను మార్చకుండానే సదుపాయాన్ని చేర్చడానికి, తీసేయడానికి, రీకాల్ చేయడానికి ఎఫ్ఐసిసిఎల్‌కి హక్కు ఉంది మరియు నేను/మేము దీనికి కట్టుబడాలి.
- కమ్యూనికేషన్ కోసం చిరునామాలో ఏదైనా మార్పు ఉంటే, నా/మా ఉద్యోగం, ప్రొఫెషన్‌లో ఏదైనా మార్పు ఉంటే, నేను/మేము ఎఫ్ఐసిసిఎల్‌కి ఒక నెల ముందుగా తెలియజేయాలి.

☒

రుణగ్రహీత(ల) పేరు: ……………………………………………..

☒

సంతకం(లు): …………………………………………………..............

- పై డాక్యుమెంట్ ఖాళీగా ఉంటే దయచేసి సంతకం చేయకండి.
- మీ రుణాన్ని ప్రాసెస్ చేసినందుకు దయచేసి ఎవ్వరికీ డబ్బు ఇవ్వకండి. ఒకవేళ ఎవరైనా మిమ్మల్ని అడిగితే, దయచేసి నిరాకరించండి మరియు సమీపంలో ఉన్న మీ ఎఫ్ఐసిసిఎల్ బ్రాంచిని సంప్రదించండి.